భిలావరంగల్: తూర్పుకోట రావణ వధలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు

నర్సంపేట: మండల కేంద్రంలో జమ్మి చెట్టుకు పూజ నిర్వహిస్తున్న స్థానికులు


కరీమాబాద్: పల్లకీసేవలో పాల్గొన్న నిర్వాహకులు, కాలనీవాసులు

చిన్నవడ్డెపల్లి చెరువు వద్ద దసరా ఉత్సవాల్లో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

అంబరాన్నంటేలా..

- ఉర్సు రంగలీలా మైదానంలో కనువిందుగా రావణ దహనం
- పెద్ద సంఖ్యలో తిలకించిన ప్రజలు
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా దసరా ఉత్సవాలు
- శమీ చెట్టుకు, ఆయుధ పూజలు

కరీమాబాద్, అక్టోబర్ 13: విజయదశమి వేడుకలు శనివారం జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటేలా జరిగాయి. వరంగల్ ఉర్సు రంగలీలా మైదానంలో రావణురుడి ప్రతిమ దహనం కనువిందుగా జరగ్గా ప్రజలు పెద్ద సంఖ్యలో తిలకించారు. ఆటా-పాటా, పటాకుల మోత, ప్రజల కేరింతలతో ఈ ప్రాంతమంతా దద్దరిల్లింది. మంత్రి కొండా సురేఖ, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సత్య శారదాదేవి, సీపీ అంబర్ కిషోర్ ఝా, కమిషనర్ అశ్విని తానాజీ, కార్పొరేటర్లు పల్లం పద్మ, మరుపల్ల రవి, పోశాల పద్మ, జలగం అనిత, దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్‌బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్నగౌడ్ పాల్గొన్నారు. రంగశాయిపేట మహంకాళి గుడి ఆవరణలో రావణవధ నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ అధ్యక్షత వహించగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు గుండు చందన, పోశాల పద్మ, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్, ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు. కాగా, నగరంలోని 39వ డివిజన్ విద్యానగర్ కాలనీలో అచ్చ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో దసరా వేడుకలను ఘనంగా శమీ పూజను నిర్వహించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద..

కాశీబుగ్గ: నగరంలోని 20వ డివిజన్ పద్మానగర్ చిన్నవడ్డేపల్లి చెరువు సమీపంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 38 ఏళ్లుగా ఓ సిటీ మైదానంలో దసరా ఉత్సవాలు నిర్వహించారు. అక్కడ ఇండ్ల నిర్మాణం కావడంతో ఉత్సవ సమితి ప్రతినిధుల అభ్యర్థన మేరకు నాడు తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్పందించిన పద్మానగర్ చిన్నవడ్డెపల్లి చెరువు సమీపంలో 10 ఎకరాల స్థలం కేటాయించారు. ఇక్కడ రావణాసుర దహన కార్యక్రమాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించగా ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి తిలకించారు. అంతకుముందు మంత్రితోపాటు ఎమ్మెల్సీలు, బస్వరాజు సారయ్య, డాక్టర్ బండా ప్రకాశ్, మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడారు. కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, తూర్పాటి సులోచనా సారయ్య, ఓని స్వర్ణలత భాస్కర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దూపం సంపత్‌కుమార్, కన్వీనర్ బయ్యా స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపెల్లి రాజ్‌కుమార్, ప్రదాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు వన్నాల వెంకటరమణ, నిర్వాహకులు వేముల నాగరాజు, ఓంప్రకాశ్ కోలారియా, సిద్దోజు శ్రీనివాస్ పాల్గొన్నారు. వరంగల్ నగరం నర్సంపేట్ రోడ్డులోని కనకదుర్గామాత ఆలయంలో విజయదశమి పండుగ పురస్కరించుకొని చండీహోమం, జమ్మి పూజ నిర్వహించారు. మీసాల ప్రకాశ్, పూజారి వెంకటేశ్వరశర్మ, సింగిరికొండ వెంకటేశ్వర్లు, సర్వర్యా సురేష్, కొప్పుల సరోజన, కొంక వెంకటేశ్వరరావు, పప్పు వేణు, జంగంప్రభాల్, గూడ శారద పాల్గొన్నారు.

రంగలీలా మైదానంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ, వేదికపై అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు

నల్లబెల్లి: నల్లబెల్లిలో ఆయుధ పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

కోటలో..

భిలావరంగల్: స్వయంభూ శంభులింగేశ్వరస్వామి దేవస్థానం, తూర్పుకోటలోని పోచమ్మదేవాలయం, శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి దేవస్థానం, బొల్లికుంటలోని శివకేశవుల ఆలయాల్లో శమీ పూజలు చేశారు. తూర్పుకోటలో వైభవంగా రావణ వధ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రదీప్‌రావు, సిద్దం నరేశ్, మాజీ కార్పొరేటర్ అచ్చ లక్ష్మి హాజరయ్యారు. కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బోగి సురేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శివనగర్‌లో బొల్లికుంటలోనూ రావణ వధ వేడుకలు ఘనంగా జరిగాయి. కాగా, 26వ డివిజన్ గిర్మాజిపేటలో రామ సాయిచరణ్, చరణ్‌రాజ్ ఆధ్వర్యంలో రావణ ప్రతిమను దహనం చేశారు.

తోట మైదానంలో..

పోచమ్మమైదాన్: భద్రకాళీ సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ కొత్తవాడ, మట్టివాడ ఆధ్వర్యంలో దసరా వేడుకలను తోట మైదానంలో శనివారం రాత్రి నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి అధ్యక్షత వహించగా మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి మాట్లాడారు. కమిటీ అధ్యక్షుడు సిరబోయిన రాజు, దామెర సర్వేశ్, నీలం రాజ్‌కిషోర్, చిప్ప వెంకటేశ్వర్లు, కొక్కుల సతీష్, సిరబోయిన శంకర్, గుల్లపల్లి అరుణ్, ఆడెపు శ్రీనివాస్, ఆకారపు మోహన్, యెలగం సత్యనారాయణ పాల్గొన్నారు. కాగా, 12వ డివిజన్ సెకండ్ డాక్టర్స్ కాలనీలోని వరద వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, కమిటీ అధ్యక్షుడు వెంకటరమణ, సంతోష్, సురేష్, శేఖర్, శరత్‌బాబు పాల్గొన్నారు.

చింతల్‌లో..

వరంగల్ చౌరస్తా: నగరంలోని 36వ డివిజన్ చింతల్ పరిధిలో దసరా ఉత్సవాలను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఆడెపు వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, మైనారిటీ నాయకుడు మసూద్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడారు. సద్దుల బతుకమ్మ పోటీల్లో ఉత్తమ బతుకమ్మ, ఉత్తమ బతుకమ్మ పాట విభాగాల్లో విజేతలకు బహుమతులు అందించారు. రావణవధ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

మండలాల్లో..

సంగెం/ చెన్నారావుపేట/ వర్ధన్నపేట/ నర్సంపేట/ నర్సంపేట రూరల్/ దుగ్గొండి/ ఖానాపురం/ నెక్కొండ/ నల్లబెల్లి/ పర్వతగిరి: మండలాల్లోని గ్రామాల్లో ఉన్న బొడ్రాయిల వద్ద దసరా వేడుకల్లో డప్పుచప్పుళ్ల మధ్య జమ్మి చెట్టు వద్దకు వెళ్లి ఆకు పూజలు చేశారు. ఆకును తెంపుకున్నారు. సంగెం మండలం మొండ్రాయితోపాటు పలు గ్రామాల్లో రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ చేశారు. చెన్నారావుపేట మండలంలోని ముదిరాజ్‌లు గ్రామాల్లో ఆయుధాలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలతో జమ్మిచెట్టుకు పూజలు చేశారు. పాలపిట్ట దర్శనం చేసుకొని ప్రజలకు విజయాలు కలగాలని కోరుకున్నారు. వర్ధన్నపేట మండలంలోని గ్రామ బొడ్రాయిలు, మైసమ్మ ఆలయాల వద్ద జమ్మి చెట్లకు, ఆయుధ పూజలు చేశారు. దసరా ఉత్సవాల్లో నర్సంపేటలో వర్షం ఆటంకం కలిగించినా రావణవధ నిర్వహించారు. వేంకటేశ్వరాలయంలో, బొడ్రాయి వద్ద పూజలు చేశారు. జమ్మి చెట్టుకు పూజలు చేసి, సోరకాయను కొట్టారు. నర్సంపేట లోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జమ్మిచెట్టుకు పూజలు చేసి, సోరకాయను కొట్టారు. నర్సంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో కులసంఘాల పెద్దల ఆధ్వర్యంలో జమ్మి పూజలు చేశారు. దుగ్గొండి మండలం గిర్నిబావి బొడ్రాయి వద్ద దేవాదాయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు దంపతులు పూజలు చేశారు. రావణసురుడి ప్రతిమ దహనాన్ని ప్రారంభించారు. గ్రామ పెద్దలు యారా మోహన్‌రెడ్డి, చల్ల సంజీవరెడ్డి, అనుముల రాజిరెడ్డి, సద్ది అయిల్‌రెడ్డి, అనుముల కుమారస్వామి, గోలి రవి, అన్న లింగన్న, గొర్రె శ్రీనివాస్ పాల్గొన్నారు. ఖానాపురం మండలంలో జమ్మిచెట్టుకు పూజలు చేసి, ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చి పుచ్చుకుంటూ అలాయ్ బలాయ్ తీసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో పోలీసులు ఆయుధపూజ నిర్వహించారు. నెక్కొండలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం ఆలయ అర్చకుడు బీవీఎన్ శాస్త్ర ఆధ్వర్యంలో శ్రీరాజరాజేశ్వరీ అలంకారంలో అమ్మవారిని పూజించి సాయంత్రం అపరాజితదేవీ, శమీ వృక్షదేవతకు పూజలు చేశారు. నక్షత్ర యూత్ ఆధ్వర్యంలో బొడ్రాయి వద్ద రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో ఆయుధపూజలో సీఐ చంద్రమోహన్, పోలీసులు హాజరయ్యారు. నల్లబెల్లి మండలంలో దసరా వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ సాయిరమణ, ఎస్సై ప్రశాంత్‌బాబు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, సతీమణి, జడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న తమ స్వగృహంలో ఆయుధ పూజ చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సొంతూరు పర్వతగిరిలో దసరా వేడుకల్లో బొడ్రాయి వద్ద, జమ్మి పూజలు చేశారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కూడా హాజరయ్యారు. బీఆర్ఎస్ నాయకులు చింతపట్ల సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, గోనె సంపత్, రంగు కుమార్, మేరుగు వెంకన్న, బొట్ల కిష్టయ్య, బరిగెల విజయ, బొట్ల భాస్కర్, చీదురు తిరుపతి, నాగుల బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్‌రావు, శ్రీనివాస్‌నాయక్, గంగగాధర్‌రావు పాల్గొన్నారు. ఏనుగల్లులో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి విగ్రహానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు చేశారు. రావణాసుర వధ కార్యక్రమానికి హాజరయ్యారు. వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, మహిళా నాయకురాలు తొర్రి పద్మ పాల్గొన్నారు.

వరంగల్ చౌరస్తా: రావణ ప్రతిమ ఎదుట ఉత్సవ కమిటీ సభ్యులు

కాశీబుగ్గ: కనకదుర్గామాత ఆలయంలో జమ్మిపూజ

చెన్నారావుపేట: సోరకాయను కోస్తున్న ముదిరాజ్ కులస్తుడు

భిలావరంగల్: కోటలో రావణ వధను వీక్షిస్తున్న ప్రజలు

నర్సంపేట రూరల్: మాదన్నపేట చెరువుకట్టపై జమ్మి పూజలో ప్రజాప్రతినిధులు, నాయకులు

ఖానాపురం: ఖానాపురం పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ నిర్వహిస్తున్న ఎస్సై రఘుపతి

దుగ్గొండి: విజయదశమి పూజలో పాల్గొన్న ఎస్సై నీలోజు వేంకటేశ్వర్లు

సంగెం: మొండ్రాయిలో దసరా కార్యక్రమంలో గ్రామస్తులు

సంగెం: పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ చేస్తున్న ఎస్సై నరేష్, సిబ్బంది

చిన్నవడ్డెపల్లి చెరువు వద్ద దహనమవుతున్న రావణాసురుడి ప్రతిమ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-000

WANTED HOSPITAL STAFF

★PHARMACY BOYS (మందుల షాపు), OT BOYS (ఆపరేషన్ థియేటర్), SUPERVISIORS (Administrators) & LAB TECHNICIANS కావలెను. సంప్ర : గార్డియన్ హాస్పిటల్, వరంగల్. 2 to 4 PM.
NTW-0436

CHANGE OF NAME

★ I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN
NTK-325721

SHUTTERS FOR SALE

★హనుమకొండ చౌరస్తా మహేంద్ర క్లాత్ షోరూం ప్రక్కన గల్లీలో SSN Reddy కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 కమర్షియల్ షట్టర్స్ అమ్మకానికి కలవు. సంప్ర॥ సెల్: 8686778662.
NTW-326423

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నేడు బల్దియా గ్రీవెన్స్

వరంగల్, అక్టోబర్ 13 : గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్వినీ తానాజీ వాకేడే ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధికారులు సకాలంలో గ్రీవెన్స్‌కు హాజరుకావాలని ఆదేశించారు.

షార్ట్ సర్క్యూట్‌తో కానిస్టేబుల్‌కు గాయాలు

నల్లబెల్లి, అక్టోబర్ 13: పోలీస్ క్వార్టర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో మహిళా కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు కాగా, ఫర్నీచర్ దగ్గమైన ఘటన మండలంలో జరిగింది. కానిస్టేబుల్ ధరణి మండల కేంద్రంలోని పోలీస్ క్వార్టర్‌లోని తన గదిలో నీళ్లు వేడి చేసుకునేందుకు హీటర్ పెట్టి బెడ్‌పై నిద్రపోయింది. ప్రమాదవశాత్తు హీటర్ షార్ట్ సర్క్యూట్ జరిగి గదిలోని ఫర్నీచర్ దగ్గమైంది. కానిస్టేబుల్‌కు సైతం కాలిన గాయాలయ్యాయి. గమనించిన తోటి సిబ్బంది చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఆమెకు 60 నుంచి 70శాతం గాయాలు కాగా, పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

కరోనాతో మృతిచెందిన వైద్యుల స్మారక విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఐఎంఏ అధ్యక్షుడు కాళీప్రసాద్

స్మారక విగ్రహం ఆవిష్కరణ

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 13: కరోనాతో మృతి చెందిన వైద్యుల స్మారక విగ్రహాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) భవనంలో ఏర్పాటు చేయగా శనివారం ఉదయం ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాళీప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. కరోనా బారిన పడి మృతిచెందిన 11 మంది వైద్యుల త్యాగానికి ఈ విగ్రహాన్ని చిహ్నంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వరంగల్ విభాగం కమిటీ నూతన సమావేశ మందిరాన్ని, కార్యాలయాన్ని ప్రారంభించారు. ఐఎంఏ వరంగల్ విభాగం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో దొంగల స్వైరవిహారం

ఆలయాలు, షాపుల్లో చోరీలు

వర్ధన్నపేట, అక్టోబర్ 13: వర్ధన్నపేట మున్సిపాలిటీలో దొంగలు స్వైరవిహారం చేశారు. స్థానికంగా పలు షాపుల్లో, ఆలయాల్లో చోరీలకు పాల్పడ్డారు. వర్ధన్నపేట-ఇల్లంద శివారులోని రాజరాజేశ్వరస్వామి ఆలయ హుండీలను చోరీ చేశారు. ఆలయ పండితులు శనివారం రాత్రి శమీ పూజ తర్వాత తాళం వేసి ఇళ్లకు వెళ్లిపోయారు. ఇదే అదనుగా దుండగులు ఆ తర్వాత ఆలయ ప్రధాన ద్వారాన్ని ధ్వంసం చేసి హుండీలను ఎత్తుకెళ్లి పగులకొట్టి నగదు, కానుకలను తీసుకున్నారు. హుండీలను పొలాల్లో పడేశారు. ఆలయ అర్చకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు క్లూస్ టీంతో పరిశీలించి వివరాలు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. రాజరాజేశ్వరస్వామి ఆలయంలో వరుస చోరీలు జరుగుతుండగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాగా, ఆదివారం సెలవు కావడంతో షాపుల్లో జరిగిన చోరీలకు సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది.

పొలాల్లో దుండగులు పడేసిన హుండీ

పారాలింపిక్స్ విజేతకు మాజీ మంత్రి ఎర్రబెల్లి సన్మానం

పర్వతగిరి, అక్టోబర్ 13: పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన జీవాంజి దీప్తిని శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శాలువా కప్పి సన్మానించారు. మండలంలోని కల్లెడలోని ఆమె స్వగృహంలో అభినందించారు. జీవాంజి దీప్తి ఇటీవల పారిస్‌లో జరిగిన 400 మీటర్ల టీ 20 విభాగం ఫైనల్‌లో మూడో స్థానంలో నిలిచి పారా లింపిక్స్‌లో పతకం సాధించి తెలంగాణకు గుర్తింపు తీసుకురావడం హర్షణీయమని దయాకర్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు సోమేశ్వర్‌రావు, గోనె సంపత్, రంగు కుమార్‌స్వామి, మాజీ సర్పంచ్‌లు బొట్ల కిష్టయ్య, చిన్నపాక శ్రీనివాస్ పాల్గొన్నారు. దసరా పండుగకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పర్వతాల శివయ్య ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆర్‌డీఎఫ్ అధినేత ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు సోమేశ్వర్‌రావు, గోనె సంపత్, మాజీ ఎంపీటీసీ రాజు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి : మాజీ మంత్రి ఎర్రబెల్లి మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. కిష్టాపురానికి చెందిన మాజీ సర్పంచ్ ఎర్ర లలిత-శ్రీనివాస్ దంపతుల కుమారుడు రాజు, ఈదునూరి కల్యాణి-యాకయ్య దంపతుల కుమారుడు అన్వేశ్ బతుకమ్మ పండుగ రోజు వాంకుడోతు తండా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మాజీ మంత్రి బాధిత కుటుంబాలను పరామర్శించారు. పన్యానాయక్‌తండాకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ భూక్యా దేవ్లానాయక్ కుమారుడు భూక్యా మధు బలవన్మరణానికి పాల్పడటంతో బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. పార్టీ జిల్లా నాయకుడు బిల్ల సుధీర్‌రెడ్డి, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్ ఉన్నారు.

కల్లెడలో దీప్తిని సన్మానిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

శంకరమఠంలో ఎంపీ వద్దిరాజు పూజలు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 13: వరంగల్‌లోని శృంగేరి శంకరమఠంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర శనివారం ప్రత్యేక పూజలు చేశారు. శారదా శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపులో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. తొలుత వేద పండితులు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం కల్యాణ మండపంలో వేద ఆశీర్వచనంపాటు అమ్మవారిశేష వస్త్రాలను, తీర్థప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకుడు సంగమేశ్వర జోషీ అందజేశారు. రవిచంద్ర సోదరుడు వద్దిరాజు వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరీ దంపతులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు అమ్మవారి శేషవస్త్రాలను అందజేస్తున్న ప్రధాన అర్చకుడు సంగమేశ్వర జోషీ

చేపలు పట్టేందుకు వెళ్లి..

నెక్కొండ, అక్టోబర్ 13: మండలంలోని రెడ్లవాడకు చెందిన నీరటి రమేశ్(49) ఆదివారం ఉదయం సమీపంలోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి పమాదవశాత్తు వలలో చిక్కుకొని మృతిచెందాడు. నీటమునిగిపోగా కొద్ది దూరంలో చేపలు పడుతున్న మిత్రులు చూసి రమేశ్‌ను బయటకు తీసి 108లో నర్సంపేట ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. మృతుడి భార్య అమృత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. మృతుడికి భార్య, కొడుకు మహేశ్, కూతురు మానస ఉన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

కరీమాబాద్, అక్టోబర్ 13: ఖమ్మం జాతీయ రహదారి మామునూరు సమీపంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. నుజ్జు నుజ్జు కాగా గుర్తు పట్టలేదని పేర్కొన్నారు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించామని పేర్కొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

ఖానాపురం, అక్టోబర్ 13 : మండల కేంద్రానికి చెందిన వేముల పల్లి హన్మంతరావు (59) పాముకాటుతో ఆదివారం మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఇంటి వద్ద ఉన్న సమయంలో పాము కాటు వేయగా కుటుంబసభ్యులు నర్సంపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు.

దసరా వేడుకలో దళితులపై దాడి

నల్లబెల్లి, అక్టోబర్ 13: మండలంలోని కన్నారావుపేటలో దసరా వేడుకల్లో కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదైంది. హెడ్ కానిస్టేబుల్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పసుల తరుణ్, అతడి తండ్రి పసుల సహదేవ్ కులం పేరుతో దూషిస్తూ కర్రలతో దాడికి పాల్పడ్డారు. గాయపడ్డ బాధిత దళితులు కలకోటి రాజేశ్, గణేశ్, అశోక్ అదేరోజు రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు. దాడి హేయమైని ఎమ్మార్పీఎస్ నాయకులు బొట్ల నరేష్, బొట్ల ప్రతాప్ అన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చెన్నారావుపేట, అక్టోబర్ 13: మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్‌లో ఆదివారం 2006-07 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులు క్రాంతి, చిరంజీవి, తరుణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, విజయ్‌కుమార్, హరిప్రసాద్, సంతోష్, శివరాజ్ పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు